

# దుర్గ మాతను దర్శించుకున్న బిజెపి నాయకులు

రాయపర్తి, అక్టోబర్ 8,(జర్నలిస్ట్ వార్త) :మండలం కేంద్రంలోని యునైటెడ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం దుర్గ మాతను భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలం అధ్యక్షులు నూనె అనిల్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ ఎనగందుల శ్రావణ్ కుమార్, సీనియర్ నాయకులు రావుల అనిల్, మైస మహేందర్, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల గణేష్, బీజేవైఎం మండల అధ్యక్షుడు మంచాల సుమన్ యాదవ్, యువ మోర్చా నాయకులు రాకేష్, హరీష్, చందు రాకేష్ తదిరులు పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థుల అపూర్వసమ్మేళనం

**- విధ్యాబుద్ధులను సన్మానించిన విద్యార్థులు**



రాయపర్తి, అక్టోబర్ 6,(జర్నలిస్ట్ వార్త): దాదాపు 16 సంవత్సరాల కిందట ఒకే పాఠశాలలో కలిసి చదువుకున్న విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. మంగళవారం గారే సందీప్ తెలిపిన వివరాల ప్రకారం 2007- 2008 సంవత్సరంలో 10వ, తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులంతా ఆత్మీయ సమ్మేళనం అపూర్వంగా జరుపుకోవడం జరిగిందన్నారు. అప్పుడు చదువుకున్న విద్యార్థులు వివిధ రంగాల్లో స్థిరపడ్డారని తెలిపారు. రాయపర్తి పాఠశాలలో చదువుకున్న వారంతా ఆనాటి మధుర జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. దీంతో రాయపర్తి జడ్పీఎస్ఎస్ పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొందన్నారు. పాఠశాలలో ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ, తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారని తెలిపారు. కుటుంబ సభ్యులతో పాల్గొన్న వారు ఒకరికొకరు బాగోగులు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసుకున్న విందు భోజనాలు ఆరగించి, గ్రూప్ పొటోలు దిగారు. అనంతరం కొత్త జ్ఞాపకాలను పదిలం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యాబుద్ధులు (గురువులు) సమ్మయ్య, కృష్ణమూర్తి, భాస్కర్ రావు, సత్యనారాయణ లను ఘనంగా సన్మానించుకున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఐత అనిల్, రాజశేఖర్, విష్ణు, అనిల్, సందీప్, సుమన్, బాబు, సాగర్, రాజు, అశోక్, మానస, సంధ్య, రాధిక, మమత, కోమల, స్వప్న, జ్యోతి, భవాని, శ్రీజ, దివ్య, అనుష తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**- అందించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ టీం**



వర్ధన్నపేట, అక్టోబర్ 8,(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట పట్టణ కేంద్రనికి చెందిన గోధుమల రాములు అనారోగ్య కారణాల వల్ల మృతి చెందారు. మంగళవారం సమాచారం తెలుసుకున్న ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం ఎస్ఆర్ఆర్ టీమ్ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఫౌండేషన్ తరపున 50 కేజీల బియ్యం, 10 కేజీల వంటనూనెను అందించారు. భవిష్యత్తులో వారి కుటుంబానికి అన్ని విధాల సహాయ సహకారాలు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ద్వారా అందించేందుకు సిద్ధంగా ఉంటామని ఫౌండేషన్ సభ్యులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ టీం సభ్యులు సుధాకర్, కోమ్మలగిరి రాము, దొమ్మటీ మల్లికార్జున్, గోధుమల మధుసూదన్, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆకాశాన్నంటిన టమాటా, ఉల్లి ధరలు

**రూ. 100 దాటేసిన కిలో టమాటారూ. 70 వరకు చేరుకున్న కిలో ఉల్లి**

హైదరాబాద్ **అక్టోబర్ 8,(జర్నలిస్ట్ వార్త):** రెండు తెలుగు రాష్ట్రాల్లో టమాటా, ఉల్లి ధరలు ఆకాశాన్నంటాయి. నెల క్రితం వరకు కిలో రూ . 30 వరకు ఉన్న టమాటా ధర... కొన్ని రోజులుగా భారీగా పెరుగుతోంది. ప్రస్తుతం హెూల్ సేల్ మార్కెట్ లో కిలో టమాటా రూ. 70 నుంచి రూ. 80 వరకు ఉంది. రీటైల్ మార్కెట్లో రూ. 100ను దాటేసింది. ఉల్లి ధర కూడా రిటైల్ మార్కెట్లో భారీగా పెరిగింది. ప్రస్తుతం కిలో ఉల్లి ధర రూ. 60 నుంచి రూ. 70 వరకు ఉంది. భారీ వర్షాల కారణంగా పంటలు దెబ్బతినడమే ధరల పెరుగుదలకు కారణమని వ్యాపారులు చెపుతున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి అనుకున్నంతగా పంట రాకపోవడం కూడా దీనికి కారణమని అంటున్నారు.







# వేయి స్తంభాల గుడి రుద్రేశ్వర స్వామిని

## దర్శించుకున్న ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**హన్మకొండ, అక్టోబర్ 8,(జర్నలిస్ట్ వార్త):** చారిత్రాత్మక వేయి స్తంభాల ఆలయంలోని రుద్రేశ్వర స్వామి వారిని మంగళవారం వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు పూర్ణ కుంభంతో వారికి స్వాగతం పలికారు. రుద్రేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీర్వచనాలు పొందారు. అనంతరం వేయి స్తంభాల ఆలయంలో నెలకొల్పిన దుర్గామాత అమ్మవారికి ప్రత్యేకంగా నిర్వహించిన గాజుల పూజ కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రుద్రేశ్వర స్వామి ఆశీస్సులు, దుర్గామాత దీవెనలు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. ప్రతీ ఒక్కరూ సుఖ శాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రజలందరికి సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు.



# ప్రకృతిని ఆరాధించే ఏకైక పండుగ బతుకమ్మ

**- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**









హన్మకొండ, అక్టోబర్ 8,(జర్నలిస్ట్ వార్త): ప్రపంచంలో ప్రకృతిని ఆరాధించే ఏకైక సంస్కృతి బతుకమ్మ పండుగని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు.మంగళవారం హన్మకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఆడపడుచులు అందరూ ఎలాంటి తారతమ్యాలు లేకుండా కలిసి మెలసి ఆడుకునే పండుగ బతుకమ్మ పండుగని అన్నారు. ఒకప్పుడు తెలంగాణకే పరిమితమైన బతుకమ్మ పండుగ నేడు విశ్వవ్యాప్తంగా తెలంగాణ సంస్కృతి చేరడం గర్వంగా ఉందని వెల్లడించారు. తెలంగాణ పండుగల విశిష్టతను భావితరాలకు అందిస్తూ మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలని పేర్కొన్నారు. ప్రజలందరూ సంతోషకర వాతావరణంలో బతుకమ్మ, దసరా పండుగలను జరుపుకోవాలని సూచించారు. ఈ



కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు రాజేందర్, స్థానిక కార్పొరేటర్ ఇనుగాల మానస, టీఎన్జీవోస్ నాయకులు, మహిళా ఉద్యోగులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులతో సమీక్ష సమావేశం

**- జిల్లా అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి**





**వరంగల్ బ్యూరో, ఆక్టోబర్ 8,(జర్నలిస్ట్ వార్త):**

వరంగల్ కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి ఆదేశాల మేరకు జిల్లా అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, డీసీపీ రవీందర్, డివైసి సత్య వాణి,జిల్లా పరిషత్ సీఈవో రాంరెడ్డి మంగళవారం సి.యం కప్ టార్చ్ రిలే సందర్భంగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 16న, నిర్వహించబోయే సీఎం కప్ టార్చ్ రిలే కార్యక్రమం పురస్కరించుకుని సంబంధిత అధికారులు, డిస్ట్రిక్ట్ ఒలంపిక్ అసోసియేషన్, ఇతర స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్, సెక్రటరీలతో కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో అధికారులు నిర్వర్తించవలసిన పనులను, చేయవలసిన ఏర్పాట్లపై వివరించారు. ఈ సమావేశంలో బీసీ వెల్ఫేర్ అధికారి పుష్పాలత రెడ్డి, జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి భాగ్యలక్ష్మి, సంబంధిత శాఖల అధికారులు, వరంగల్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ చీఫ్ వరదరాజేశ్వర్, కైలాష్ యాదవ్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ సెక్రెటరీ, వెంకన్న వరంగల్ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రెసిడెంట్, రఘువీర్ వరంగల్ జిల్లా వ్యాయామ సంఘ సెక్రటరీ, సారంగపాణి ఎస్ జి ఎఫ్ ఐ సెక్రెటరీ, శ్యామ్ సెక్రెటరీ వరంగల్ జిల్లా కోకో అసోసియేషన్, ఇతర క్రీడా సంఘాల బాధ్యులు సమావేశంలో పాల్గొన్నారు.

